RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్బ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి164 పేజీలు 04 శనివారం29 నవంబర్2025

# కేసీఆర్ వల్ల తెలంగాణ రాలే

## కెసిఆర్ దీక్ష ఓ నాటకం




మన సాక్షి గొంతుక డెస్క్ కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారుటీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారని.. దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులను కేటీఆర్‌కు పంపుతామని పీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణకు వచ్చింది ఏంటి అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని అప్పటి సంగతులను గుర్తుచేశారు.విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు.




# అమరావతిలో 15 బ్యాంకుల శంకుస్థాపన.

**మన సాక్షి గొంతుక డెస్క్** మరోసారి అభివృద్ధి వేగాన్ని అందుకుంది. అమరావతిలో ఒక్కరోజులోనే 15 జాతీయ బ్యాంకులు, బీమా సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా శంకుస్థాపన జరగడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.లోకేష్ మాట్లాడుతూ దేవతల రాజధాని అయిన అమరావతిని గత ప్రభుత్వం విధ్వంసం చేయాలని చూసిందని, మూడు రాజధానుల పేరుతో ప్రజలను మభ్యపెట్టినా ఒక్క ఇటుక కూడా పెట్టలేదని అన్నారు. కానీ చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు 'జై అమరావతి' అంటూ 1631 రోజులపాటు పోరాడిన ఉద్యమం చరిత్రలో నిలిచిపోయిందని గుర్తుచేశారు. ఆ పోరాటంలో 270 మంది రైతులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని తీవ్రంగా ప్రస్తావిస్తూ, 3 వేలకుపైగా రైతులపై కేసులు పెట్టినా ప్రజల సంకల్పాన్ని ఎవరూ ఆపలేకపోయారన్నారు.


# జిల్లాల పర్యటనకు సీఎం సిద్ధం

మన సాక్షి గొంతుక డెస్క్ మొత్తం ఆరు రోజుల పాటు సీఎం జిల్లాల టూర్ కొనసాగనుంది.షెడ్యూల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసింది.సీఎం రేవంత్ పర్యటన షెడ్యూల్ ఇదే..

- డిసెంబర్ 1న మహబూబ్ నగర్ జిల్లా మక్తల్
- డిసెంబర్ 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెం
- డిసెంబర్ 3న కరీంనగర్ జిల్లా హుస్నాబాద్
- డిసెంబర్ 4న ఆదిలాబాద్
- డిసెంబర్ 5న నర్సంపేట
- డిసెంబర్ 6న నల్గొండ జిల్లా దేవరకొండ



# దూసుకొస్తున్న 'దిత్వా'తుఫాన్



**మన సాక్షి గొంతుక డెస్క్** నవంబర్ 30 రాత్రి నుంచి డిసెంబర్ 4 రాత్రి వరకు వర్షాలు కొనసాగుతాయి. డిసెంబర్ 1, 2 ఉదయం వరకు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. డిసెంబర్ 3, 4 తేదీల్లో కూడా తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తాయి.

# ప్రతీ ఇంట్లో మహిళలే ఆర్థిక మంత్రులు

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రతిఇంట్లో మహిళలే ఆర్థిక మంత్రులు. మన దేశానికి కూడా ఆర్థిక మంత్రిగా మహిళే నిర్మలా సీతారామన్ ఉన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంలో ఆమె అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నారు.దేశాన్ని ప్రధాన మంత్రి అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుంటే...ఆర్థికమంత్రి ఆదేస్థాయిలో సహకరిస్తున్నారు. జీఎస్టీ సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ పెరగటంతో పాటు సామాన్యులకూ లబ్ది కలిగింది అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతి రాజధానిలో 15 బ్యాంకులు, బీమా కంపెనీల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత పాలకుల విధ్వంసంతో ఆగిపోయిన అమరావతి రాజధాని పనుల్ని ప్రధాని మోదీ పునఃప్రారంభించారని అన్నారు.



# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



జగిత్యాల జిల్లా నవంబర్ 28 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)వెలివాడలకు అక్షర దారులు వేసిన క్రాంతి దర్శి, సామాజిక విముక్తి దేశంలో నిజమైన మహాత్ముడు, సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రములో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోమల్ల జలంధర్ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ%శీ%లో అత్యధిక శాతంగా ఉన్న బలహీన వర్గాలు ఉన్నతంగా ఎదగాలని, సామాజిక, ఆర్థిక అసమానతలు ఉండకుండాఅందరు చదువుకొని జ్ఞానవంతులుకావాలని అందుకోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు, మహాత్మాజ్యోతిబాపూలే గారనీ ఈసందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంఏర్పాటు లో విద్యార్థులు, నిరుద్యోగులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటం చెయ్యడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కచ్చు కొమురయ్య,తాడూరి సత్యం, బలభక్తుల కిషన్, దేవరకొండ శ్యామ్, రజక సంగం అధ్యక్షులు కలకోట సత్యం,సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్, సంగేమ్ కళ్యాణ్,ఆవుల ప్రవీణ్,జక్కుల శ్రీనివాస్ , జావీద్, సాతల తిరుపతి, ముదిరాజ్ సంఘ సభ్యులు ఐతరవేని వెంకటేష్, ఐతరవేని మధు, బోండ్ల నర్సయ్య, బోండ్ల కిరణ్, బోండ్ల తిరుపతి, బోండ్ల రాజయ్య, బోయపోతూ రాజేశం, తదితరులు పాల్గొన్నార



మన సాక్షి గొంతుక పాలకుర్తి మండలం **మంత్రి** దుద్దిళ్ల శ్రీధర్ బాబు .. డిసిసి అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు ..కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బూతగడ్డల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో..ముఖ్యఅతిథిగా కన్నాల గ్రామ ఇంచార్జ్ గుండేటి రాజేష్ పాల్గొని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్నా వారిని గెలిపించాలని గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు...కో ఇన్చార్జులు అనుమ సత్యనారాయణ దేవరపల్లి చక్రపాణి లు పాల్గొన్నా కార్యక్రమంలో కన్నాల గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా తమ పేర్లు పరిశీలించాలని.. అప్లికేషన్లు ఇవ్వడం జరిగింది... బూతగడ్డల ప్రవళిక కుమార్... గౌసియా బేగం..దేవి లక్ష్మీనరసయ్య... మల్కా రామస్వామి.. తొగరీ తిరుపతి.అరకల సతీష్, సింగల్ విండో వైస్ చైర్మన్ కుడికాల సురేష్.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సూర సమ్మయ్య.. మల్కా సురేందర్... తిరునహరి శ్రీనివాస్..పాల్గొన్నారు

## రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ను సన్మానించిన- మెట్రో పాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్

## స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ మేడారం సాయి చంద్, సభ్యులు



మన సాక్షి గొంతుక రామగుండం పట్టణంఐక్యాన్ని ఆత్మీయతను ప్రతిబింబించే ప్రత్యేకత– మేడారం సాయి చందు న్యాయవాది పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామానికి చెందిన మేడారం సాయి చందు తెలంగాణ పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్, మెట్రో పాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ మేడారం సాయి చందు తన క్రిమినల్ కోర్ట్ బారసోసియేషన్ సభ్యులతో కలిసి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ను శాలువలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్, మెట్రో పాలిటన్ క్రిమినల్ కోర్ట్ బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ మేడారం సాయి చందు మాట్లాడుతూ రామగుండం శాసనసభ్యులు రెండవసారి కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కావడంతో మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, తెలంగాణ పిసిసి లీగల్ సెల్ హైదరాబాద్ జిల్లా చైర్మన్ కిసాన్ రాజ్ చౌహాన్ తో పాటు తెలంగాణ పిసిసి లీగల్ సెల్ సభ్యులు శాలువాలతో సన్మానించడం జరిగింది. అలాగే రామగుండం అభివృద్ధి కాంగ్రెస్ ఆత్మవిశ్వాసానికి ప్రతిక రాజ్ ఠాగూర్ నాయకత్వం ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచుతుంది. పార్టీపట్ల ఆయన నిబద్ధత ప్రజల పట్ల అంకితభావం రామగుండం నియోజకవర్గం తాను చేసే అభివృద్ధి కార్యక్రమాలకు వారికి రెండోసారి అధిష్ఠానం పట్టం కట్టడం జరిగిందని రాబోయే కాలంలో తాను కాంగ్రెస్ పార్టీని పెద్దపల్లి జిల్లాలో పటిష్టంగా తీర్చి తీర్చగల వ్యక్తి అని అది కాంగ్రెస్ పార్టీకి ఎంతో గొప్ప వరమని తెలంగాణ పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్, మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు బారాసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కమిటీ సెక్రటరీ మేడారం సాయి చందు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్, మెట్రో పాలిటన్ క్రిమినల్ కోర్టు అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ మేడారం సాయి చందు, తెలంగాణ పిసిసి లీగల్ సెల్ హైదరాబాద్ జిల్లా చైర్మన్ కిషన్ రాజ్ చౌహాన్, తెలంగాణ పిసిసి లీగల్ సెల్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ ను, కలిసి

## శుభాకాంక్షలు తెలియజేసిన,



**సత్తుపల్లి నవంబర్ 28 మన సాక్షి న్యూస్ :**నవీన్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మానస నాని.

హైదరాబాద్,ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్ యాదవ్ ని, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ యువ నాయకులు మానస నాని బోరబండ లో తన గెలుపు కోసం కృషి చేసినందుకు గాను నవీన్ యాదవ్.ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేయడం జరిగినది.

# రామగుండంకు 1ఐ 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్



మన సాక్షి గొంతుక రామగుండం పట్టణండిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రులు శ్రీధర్ బాబు , జూపల్లి కృష్ణ రావు కలిసి కృతజ్ఞతలు తెలిపిన రామగుండం శాసనసభ్యులు శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ రామగుండం ప్రజల తరఫున డిప్యూటి సీఎంకు పుష్పగుచ్ఛం అందజేత.రామగుండం: ఇటీవల హైదరాబాదులో జరిగిన మంత్రుల క్యాబినెట్ మీటింగ్ లో రామగుండంలో 8 వందల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఈ క్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు%ు% రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ శుక్రవారం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ప్లాంటు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిన క్రమంలో రామగుండం ప్రజల పక్షాన సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. గత రెండేళ్ల నుంచి కోట్లాది రూపాయల నిధులతో రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇదే క్రమంలో ప్లాంట్ ఏర్పాటుపై మొదటి నుంచి కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కల సాకారం కావడం పట్ల ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్లాంటు ఏర్పాటు వల్ల స్థానికంగా పారిశ్రామిక అభివృద్ధితోపాటు అర్హత కలిగిన యువతకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇప్పటికే పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రామగుండంలో జెన్కో విద్యుత్ ప్లాంట్ స్థానంలో 8 మెగావాట్ల ప్లాంటు ఏర్పడితే ఈ ప్రాంత రూపురేఖలు మారుతాయని అన్నారు. స్థానికంగా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సీఎం మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు.




## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో, పాల్గొన్న

# డాక్టర్ మట్టా దయానంద్.

సత్తుపల్లి నవంబర్ 28 మన సాక్షి, న్యూస్ :కల్లూరు మండలం.వెన్నవలి గ్రామంలో షేక్ సుభాన్ బీ,అల్లాడి కళావతి,బొమ్మిలి సుబ్బారావు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసిన,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,కి, ఉప ముఖ్య మంత్రి శ్రీ బట్టి విక్రమార్కకి, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, శ్రీ తుమ్మల నాగేశ్వరావు కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

ఈ కార్యక్రమం లో కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,వెన్నవల్లి ఇందిరమ్మ కమిటీ, కార్యకర్తలు,లబ్ధిదారులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయుకులు, ఎన్ ఎస్ యు ఐ. నాయకులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి
# పాదయాత్ర పడిపూజ



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి పాదయాత్ర పడిపూజ జరిగింది. ఈ పడి పూజకు అయ్యప్ప స్వాములు, మహిళలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. 41 రోజులు శబరిమలకు పాదయాత్రగా విజయవంతంగా వెళ్లి తిరిగి వచ్చిన స్వాములను ఆలయ ప్రాంగణంలో ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి, స్వామివారి చిత్రపటాలను బహుకరించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దండు మోహన్, జాదవ్ వెంకటేష్ యాదవ్, గుండ శేఖర్, జంగయ్య, లింగం, రాఘవేందర్, సాయికిరణ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భరత్ రెడ్డి, శ్రీకర్, మురళి, విక్రాంత్ ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల
# ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 28** హైదరాబాద్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు.మండల కేంద్రంలో జరిగిన జ్యోతిరావు పూలే 136వ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. సమాజంలో సగభాగమైన మహిళలకు విద్య అందించకపోతే దేశాభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని భావించిన పూలే తన భార్య అయిన సావిత్రిబాయి పూలేకు ముందుగా విద్యను అందించి భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులుగా తీర్చిదిద్ది అట్లడుగు వర్గాల్లోని ఆడపిల్లలకు చదువు చెప్పేందుకు ముందుకు వచ్చిన మహనీయుడని అలాంటి మహనీయుని పట్ల ఆనాటి చాందసవాదులు అత్యంత దుర్మార్గంగా నడి వీధిలో అవమానపరిచినా దేనికి వెరవకుండా తన జీవితాన్ని విద్యాభివృద్ధికి కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి నిలిచిన ధీరుడు అని ఆయన కొనియాడారు.పూలే సామాజిక తత్వవేత్త అని, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి అని నిత్యం స్ఫూర్తి ప్రదాత అని సమాజంలో కులపరమైన వివక్షతకు అన్యాయాన్ని రూపుమాపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన ధీరుడు అని సామాజిక అసమానతల మీద అలుపెరిగిన పోరాటం చేసి అణ గారిన వర్గాల విద్యాభివృద్ధికై కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని ఆయన గుర్తు చేశారు.ముందుగా ఆయన చిత్రపటానికి నేరడుచర్ల మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు బీసీ జేఏసీ కన్వీనర్ బొడ్డుపల్లి సుందరయ్య పూలమాల వేశారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు గుర్రం మార్కండేయ పిల్లలమర్రి పుల్లారావు బుడిగే చంద్రయ్య కాపర్తి శ్రీనివాస్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ చిట్టిపోలు శ్రీను ఎర్రమాద చంద్రమౌళి కొండ బాలకృష్ణ శ్రీనివాసచారి నామ రవి సట్టు వీరయ్య చింతకుంట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ టి, తనిఖీ కేంద్రాన్ని, పరిశీలించిన,
# ఏసిపి వసుంధర యాదవ్,




**సత్తుపల్లి నవంబర్ 28 మన సాక్షి.**ఏసిపి,సత్తుపల్లి వసుంధర యాదవ్ ఈరోజు డివిజన్‌లోని ఎస్ ఎస్ టి, తనిఖీ కేంద్రాన్ని సందర్శించి, బృందం పనితీరును పరిశీలించారు. ఆమె వాహనాల తనిఖీలు, సిబ్బంది కేటాయింపు, వీడియోగ్రఫీ మరియు ఎన్నికల ప్రవర్తనా నియమావళి,మోడల్ కోడ్ అఫ్ కండక్ట్.కి కట్టుబడి ఉండే విధానాన్ని సమీక్షించారు. అప్రమత్తంగా ఉండాలని, అన్ని తనిఖీలలో పారదర్శకత ఉండేలా చూసుకోవాలని, మరియు ఎన్నికలకు సంబంధించిన ఏవైనా ఉల్లంఘనలపై తక్షణమే స్పందించాలని ఆమె, ఎస్ ఎస్ టి. బృందాన్ని ఆదేశించారు.

# సొంతగూటికి చేరిన కొయ్యడి శ్రీనివాస్ గౌడ్





**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** ఎన్నికలు సమీపించడంతో పోచన్నపేట రిజర్వేషన్ జనరల్ రావడంతో కాంగ్రెస్ పార్టీ ఘర్ వాపస్ లో భాగంగా సొంతగూటికి సామాజికవేత్త, ప్రముఖ రాజకీయ నాయకుడు కొయ్యడి శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పోచన్నపేట కాంగ్రెస్ పార్టీలో ఒక్కసారిగా కార్యకర్తల్లో ఉత్సాహం నిండింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే కన్నతల్లి లాంటిదని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలతో నాయకులతో, కలిసిముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కిరెడ్డి శ్రీధర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల మహేందర్, గ్రామ ఉపాధ్యక్షుడు నర్సింగ్ ఎల్లేష్ ,దాత్రపుల్లాజర్, రాముని మదన్మోహన్, డైరెక్టర్ శివ రాములు, దాత్రపు నరేష్, పోతుల రాములుయాదవ్, మేకల ఉపేందర్ రెడ్డి, నర్మట బాలరాజు,కొక్కలకొండ బాబు, సద్ది నర్సిరెడ్డి, యూత్ అధ్యక్షుడు శ్రీపతి అనిల్ ,నీల పాపయ్య, సంగమల బాలస్వామి ,ఆముదల అన్నపురెడ్డి, కంసాని శ్రీధర్ రెడ్డి, కొక్కలకొండ లింగం, రేణిగుంట గణేష్ ,జూల కృష్ణ, అవధూత ఉమేష్ ,తీగల చంద్రమౌళి, శ్రీపతి ప్రభాకర్ ,దాత్రపు దేవయ్య, కంసాని తిరుమలరెడ్డి, కాంత్రాజు బిక్షపతి, శ్రీపతి ప్రభాకర్, నల్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ప్రభుత్వం



**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (29 నవంబర్ 2025):**లి తెలంగాణలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన శైవ క్షేత్రం కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి రాష్ట్రం నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా, చత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు దినదిన అభివృద్ధి చెందుతూ ఆలయం ఇప్పుడు రీజినల్ జాయింట్ కమిషనర్ క్యాడర్ కార్యనిర్వహణాధికారి స్థాయికి ఎదిగింది. స్వామివారి కళ్యాణం డిసెంబర్ 14 న నిర్వహించబడుతుంది ప్రస్తుతం ఉన్న ట్రస్ట్ బోర్డ్ కాల పరిమితి డిసెంబర్ 6 వ తారీకుతో ముగిస్తుంది డిసెంబర్ 14 న జరిగే కళ్యాణం తో స్వామి వారి జాతర ప్రారంభమై ఉగాది వరకు అత్యంత వైభవంగా జాతర నిర్వహించబడుతుంది. ఈ దేవాలయానికి ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది కానీ స్థానిక సంస్థల కు ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఈ కొద్ది సమయంలో ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయడం సాధ్యం కాదు కాబట్టి బ్రహ్మోత్సవాల నిర్వాణ కోసం ఉత్సవ కమిటీ నీ నియమించడం జరిగింది, 14 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటుకు నియోజకవర్గం ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రతిపాదించగా గౌరవ దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఇట్టి ప్రపోజల్ ను వెంటనే ఆమోదించి తక్షణం ఉత్తర్వులు జారీ చేయించడం జరిగింది. శుక్రవారం రోజు కొమురవెల్లి దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆలయానికి కమిటీ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ కి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ కి, సిద్దిపేట జిల్లా మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ కి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి, జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి కి, సిద్దిపేట డిసిసి అధ్యక్షులు ఆంక్ష రెడ్డి కి ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. కొమురవెల్లి దేవాలయానికి 14 మంది సభ్యులతో కమిటీని ప్రతిపాదించగా టెక్నికల్ ప్రాబ్లం వల్ల ఇద్దరు సభ్యుల పేర్లు ఆమోదించడం జరగలేదు 12 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో రెండు ఓసి లకు, రెండు ఎస్సి వర్గాలకు మిగతా ఎనిమిది మంది బీసీ వర్గానికి చెందిన వారికి కేటాయించడం జరిగింది ఆలయ చరిత్రలో ఎన్నడు లేని విధంగా గొల్ల కురుమలకు ఐదు మందికి అవకాశం కలిగించడం జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని మాట ఇచ్చి కోర్టులో వచ్చిన అడ్డంకులు, ప్రతిపక్షాలు కల్పించిన అడ్డంకులతో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించలేక పోయారు అయినా కూడా బీసీల పైన ఉన్న ప్రేమతో అభిమానంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం టికెట్లు బీసీలకు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అదే బాటలో జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి బీసీలకు మరియు వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఇప్పుడు నియమించిన ఉత్సవ కమిటీలో 66 శాతం బీసీలను నియమించడం జరిగింది. అలాగే టెక్నికల్ ప్రాబ్లంతో నియామకం కాలేకపోయినా రెండు పేర్లు కూడా వెనుకబడిన వర్గాలమే దేవస్థాన చరిత్రలో బీసీలకు ఎస్సీలకు కలిపి దాదాపుగా 90 శాతం పదవులను కేటాయించాలి అనే మంచి దృక్పథంతో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేసిన పనికి జనగామ నియోజకవర్గ బడుగు బలహీన వర్గాలే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అందరూ హర్షం వ్యక్తం చేస్తుండగా స్వార్థంతో కొంతమంది వ్యక్తులు పార్టీకి వెన్నుపోటు పొడిచిన వాళ్లు వాళ్లకు పదవులు వస్తేనే బీసీలకు పదవులు వచ్చినట్టుగా చిల్లర మాటలు మాట్లాడుతూ కుల రాజకీయాలు చేసి దేవస్థానాన్ని అగౌరపరిచే అప్రతిష్ట పాలు చేసే విధంగా అలాగే నియోజకవర్గ ఇన్చార్జి పైన చిల్లర మాటలతో తప్పుడు భాషతో మాట్లాడడం సిగ్గుచేటు ఒక సంవత్సర కాలం పాటు ట్రస్ట్ బోర్డు కు చైర్మన్ లేకపోవడం ఎవరి వల్ల ఏ కారణం వల్ల జరిగిందో తెలిసికూడా ఎలాంటి సిగ్గు లేకుండా దొంగే దొంగ దొంగ మళ్లీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని చిల్లర భాష అసభ్య పదజాలంతో దూషించడాన్ని ఖండిస్తూ ఇలాంటి భాషను వాడడం మానుకోవాలని దీనిపైన అధిష్టానానికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని నేరపూరిత రాజకీయాలు బెదిరింపులతో పార్టీ ప్రతిష్టను దెబ్బతీయడం మానుకొని పార్టీ కార్యకర్తగా పనిచేసే దిశగా మెదులుకోవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనక శివరాజ్ యాదవ్ చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి నల్లనాగుల శ్వేత చేర్యాల బ్లాక్ అధ్యక్షుడు మంజ మల్లేశం చేర్యాల మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి జనగామ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి జనగామ మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి నర్మెట్ట అధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ బచ్చన్నపేట ఇంచార్జ్ హరిబాబు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేడ శ్రీనివాస్ జనగామ ప్యాక్స్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, చేర్యాల మున్సిపల్ కౌన్సిలర్లు ముత్యాల యాదగిరి, చెవిటి లింగం, వంగాల కళ్యాణి, నర్మేట మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు డి భాగ్యలక్ష్మి చేర్యాల ఏఎంసి డైరెక్టర్ బైతి శ్రీనివాస్ ప్రస్తుతం దేవాలయంలో ఉన్న ధర్మకర్తలు మరియు కొత్తగా నియమితమైన ఉత్సవ కమిటీ సభ్యులు కొమురవెల్లి పట్టణ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజ్ కొమురవెల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య యాదవ్ కొమురవెల్లి మండల కార్యదర్శి సార్ల లింగం ఎస్ రమేష్ కొమురవెల్లి మండల యూత్ అధ్యక్షులు ఏర్పుల రాజు మాట్ల మురళి గుండ మహేష్ ఎనిశెట్టి కిరణ్ ఉప్పల వంశీ కొరిమి శ్రీనివాస్ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ చింతల రమేష్ సోషల్ మీడియా యూత్ కన్వీనర్ ప్రశాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీసీల గొంతు కోశారు..

## తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శిజి విజయ్ కుమార్..



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 28 హైదరాబాద్ బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందని లితెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి జి విజయ్ కుమార్ ధ్వజమెత్తారు. 42శాతం రిజర్వేషన్ల అంటూ బీసీలను మోసగించిన సీఎంగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని తీవ్రంగా మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన 24శాతం రిజర్వేషన్‌ను 17శాతానికి తగ్గించారని ఆగ్రహం వ్యక్తం చేశారు కులగణన పేరిట రూ.160కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం.. తడిగుడ్డతో బీసీల గొంతు కోసిందని ధ్వజమెత్తారు. పార్టీతో సంబంధం లేని పంచాయతీ ఎన్నికల్లో. పార్టీ పరంగా బీసీలకు ఎలా రిజర్వేషన్లు ఇస్తారని ప్రశ్నించారు.ఈ మోసం కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ స్పందిస్తారా లేక రేవంత్ రెడ్డి నా పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు తగ్గడంపై రాష్ట్ర వ్యాప్తంగా బీసీ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని జి విజయ్ కుమార్ స్పష్టం చేశారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర కాలేజీని విజిట్ చేసిన ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవి బాబు

**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్** ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో సడన్ విజిట్ చేసిన ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవిబాబు కాలేజీ లో స్టడీ అవర్స్,ఫిజిక్స్ వాలా క్లాస్ లు,ఎంసెట్, జేఈఈ మైన్స్,విద్యార్థుల ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్,స్టడీ అవర్స్, ప్రాక్టికల్ ల్యాబ్ లు,ఆన్లైన్ టీచింగ్ డైరీ,విద్యార్థిని విద్యార్థులను ప్రత్యేకమైన స్పెషల్ క్లాసులు తీసుకోవాలని,కాలేజీకి రాని విద్యార్థులను వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు కలిసి వారిని మరల కాలేజీకి వచ్చేలా మోటివేషన్ చేయాలని తెలియజేశారు.కాలేజీలో అన్ని క్లాస్ రూములను విజిట్ చేయడం జరిగింది.ప్రిన్సిపల్ బి జై దాస్ మరియు అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొని ఉన్నారు.



# షఫీకి సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ2.40 లక్షల సాయం.

## ప్రజల పట్ల బాధ్యత మరోసారి చాటుకున్న వజ్రెష్ యాదవ్

**మేడిపల్లి/మన సాక్షి గొంతుక**బోడుప్పల్ అశోక్ నగర్‌కు చెందిన మొహమ్మద్ షఫీ కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ, ఇటీవల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల గురించి తెలుసుకున్న మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ వెంటనే స్పందించి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 2,40,000 మంజూరు అయ్యేలా చర్యలు తీసుకున్నారు. అవసరమైన పత్రాల సమీకరణ నుంచి, ఫైల్ ప్రాసెసింగ్ వరకూ మొత్తం ప్రక్రియను వ్యక్తిగతంగా పర్యవేక్షించి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కును షఫీ తండ్రి మొహమ్మద్ మొయినుద్దీన్ కు అందజేశారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూకష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి, ఏ పార్టీ, ఏ మతం, ఏ వర్గం అనే తేడా లేకుండా సహాయం అందేలా పనిచేయడం తమ బాధ్యత అని తెలిపారు.షఫీ కుటుంబ సభ్యులు వజ్రెష్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలుపుతూసంక్షోభ సమయంలో ఈ సహాయం తమకు పెద్ద సహాయకరంగా ఉందని, త్వరలో షఫీ పూర్తిగా కోలుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ మెంబెర్ ముజీబ్, మజార్, యాకూబ్, ఖాదర్,ఉస్మాన్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పగిడిపల్లి శ్రీనివాస రావు



**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్** దెందుకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోట వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నూతనం గా నిర్మించిన అయితం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ భవనం నుండి మేళ తాళాలు డప్పుల వాయిద్యాలు, బతుకమ్మ,బోనాల జాతర, కోలాట నృత్య కళాకారుల భారీ బైక్ ర్యాలీ నడుమ ధూం ధాం చప్పుళ్ళ తో కాంగ్రెస్ నాయకులు, పెద్దలు మరియు కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాస రావు అధికారులు సమక్షంలో ఖమ్మంపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ భారీ ర్యాలీ లో పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క మల్లు మాట్లాడుతూ దెందుకూరు అంటేనే అభివృద్ధి అని ఈ సారి సర్పంచ్ నామినేషన్ కార్యక్రమాలలో మొట్ట మొదటిసారిగా దెందుకూరు వచ్చానని గ్రామానికి మరియు కాంగ్రెస్ గెలుపు కు ఇది శుభ సంకేతం అని సూచించారు రెండు దఫాలు గా నేను మాజీ సర్పంచ్ కోట విజయశాంతి బుట్ట గుర్తు పై ఓటు అభ్యర్థించటానికి ఈ గ్రామంలో బుట్ట పట్టుకుని ప్రచారం చేశానని ఆ పిదప కూడా రెండవసారి ఉంగరం గుర్తు పై ఓటు అభ్యర్థించటానికి ఇదే ఊరు వచ్చానని కోట విజయశాంతి గెలుపు నాకు ఆనందాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. అదే విధంగా ఇప్పుడు దెందుకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గా పగిడిపల్లి శ్రీనివాస రావు పోటీ చేస్తున్నాడు. శ్రీనివాస రావు గెలుపు కు కాంగ్రెస్ పార్టీ పెద్దల నాయకులు కార్యకర్తల ను కృషి చేయాలని దెందుకూరు గ్రామం లో ఎటువంటి బేధాభిప్రాయాలు లేకుండా ప్రతీ ఒక్కరూ పగిడిపల్లి శ్రీనివాస రావు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పీ ఏ సీ ఎస్ చైర్మన్ కోట వెంకటకృష్ణ మాట్లాడుతూ ఈ గ్రామం అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం ఊరికి కావలసిన విద్యా వైద్య వసతి సౌకర్యాలు కల్పిస్తామని పార్టీ కి గ్రామానికి అండగా ఉంటానని వ్యక్తిగతంగానూ వ్యవస్థ పరంగా మీకు అన్నివేళలా మీకు అందుబాటులో ఉంటానని అభయమిచ్చారు పగిడిపల్లి శ్రీనివాస రావు కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.దెందుకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పగిడిపల్లి శ్రీనివాస రావు నామినేషన్ కు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో కాల భైరవునికి ప్రత్యేక పూజలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**శంకర్‌పల్లి మండలం పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ మహిమగల బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శుక్రవారం కాలభైరవ అష్టమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, క్షేత్ర పాలకునికి, శివుడికి ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శించుకుని, బూడిద గుమ్మడి కాయలలో నేతి దీపాలు వెలిగించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొంపల్లి కి చెందిన జయశ్రీ పురుషోత్తం దంపతులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి అన్నదాతను స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, రాజు, రాజిత సంతోష్ కుమార్, వాసవి, గౌరీ శంకర్ ఉన్నారు.



## సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే

# కఠిన చర్యలు తప్పవు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:** పోచంపల్లి , కొప్పోల్ గ్రామాలలో ఆ గ్రామ పోలీసు అధికారి మరియు గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు పంచాయతీ ఎలక్షన్స్ ను ఉద్దేశించి అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇతరుల మనో భావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు.ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం,షేర్ చేయడం నేరంగా పరిగణించ బడుతుందని అన్నారు. ఏ గ్రూపులోనైనా ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణిస్తామని తెలిపారు.ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్ట్ లు ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు. అందువలన సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గుర్రంపోడు ఎస్ఐ మధు హెచ్చరించారు.

# మన సాక్షి గొంతుక వార్త కథనానికి స్పందన..






మన సాక్షి
గొల్లపెల్లి - జగిత్యాల ప్రయాణం.. వెరీ డేంజర్..!

**జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం నవంబర్ 28 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)**

జగిత్యాల గొల్లపెల్లి టు ధర్మారం ప్రధాన రహదారి ఇరువైపులా ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు అనే శీర్షిక ద్వారా మనసాక్షి గొంతుక దినపత్రికలో ఈ నెల 05వ తేదీన వార్త ప్రచురితం కాగా శుక్రవారం అధికారులు స్పందించి ఇరువైపుల ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్లను జేసిబి సాయంతో తొలగించారు. ఈ సందర్భంగా బాటసారులు మాట్లాడుతూ... ఏపుగా పెరిగిన చెట్లను తొలగించడనికి కృషి చేసిన “మనసాక్షి గొంతుక దినపత్రిక యాజమాన్యానికి స్థానిక అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అధిక స్థానంలో గెలిపించుకోవాలి కేటీఆర్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకోవాలని తెలిపారు. అధిక స్థానాలలో గెలుచుకునేందుకు తీసుకోవలసిన వ్యూహంపై ప్రశాంత్ కుమార్ రెడ్డికి తగు సూచనలు, దిశ నిర్దేశం చేశారు.

# అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం



మేడిపల్లి/మన సాక్షి గొంతుకఅర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు.బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం అవరణంలో శుక్రవారం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ శ్యాం సుందర్ రావు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మాజీ కార్పొరేటర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు హాజరై లబ్ధిదారులకు పట్టాలు పంపీణీ చేశారు.పట్టాలు అందుకున్న వారిలో ఆనందం వెల్లివిరిసింది.నాయకులకు, కమిటీ సభ్యులకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సంధర్భంగా మాజీ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేరుతుందని,సన్న బియ్యం పంపిణి, రెండు లక్షల రూపాయలు రుణమాఫీ వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల విద్యుత్తు వంటి అభివృద్ధి పనులు చెప్పట్టిందని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేసిందని తెలిపారు.రాష్ట్రంలో పేద ప్రజల గృహావసరాల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ పథకం ఎంతోమందికి ఊరటనిస్తుందన్నారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రతా చిహ్నమన్నారు.సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కుటుంబాలకు ఈ రోజు చిరస్మరణీయం రోజని గుర్తు చేశారు. లబ్ధిదారుల ఎంపికలో న్యాయం, సమానత్వం పాటించామని కమిటీ సభ్యులతో కలిసి కృషి చేశామని పేర్కొన్నారు. అర్హులందరికీ ఇండ్ల నిర్మాణం జరిగే వరకు సహాయ సహకారాలు కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన మున్సిపల్ అధికారులకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ,మేడ్చల్ జిల్లా బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు బొమ్మక్ కళ్యాణ్ కుమార్,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి,భూక్య సుమన్ నాయక్,సీసా వెంకటేష్ గౌడ్, ఇందిరమ్మ కమిటి సభ్యులు మరాటి మల్లేష్,ఎ.రాములు,దయ్యాల అలివేలు,ఉప్పుగళ్ళ ప్రశాంత్,రాహూల్,వార్డు ఆధికారులు,లబ్దిదారులు పాల్గోన్నారు.

# ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలోని దండేటి కార్ గార్డెన్ లో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చిరాల రమేష్ అధ్యక్షతన ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ , రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులు, వాడు మెంబర్లను, ఉపసర్పంచులను గెలిపించుకోవాలని, బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసినటువంటి నిధులతోనే మల్ రెడ్డి రంగారెడ్డి శిలాఫలకాలకు శంకుస్థాపన చేస్తున్నారని, అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికల కోసమే ఇందిరమ్మ చీరల పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఫాక్స్ కాన్ కంపెనీ తెస్తే, కాంగ్రెస్ నిర్లక్ష్యంతో బెంగళూరుకు తరలించారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా, ప్రతి నాయకుడు కట్టుబడి పని చేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, అన్నారు. గ్రామాలలో గ్రామస్థాయి కమిటీ సమావేశాలు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎరుపుల చంద్రయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన బాహదూర్ నాయక్, మాజీ ఎంపీపీ నర్మదా లచ్చి రామ్, ఎంపీటీసీ అనిత, మాజీ సింగిల్ విండో చైర్మన్ పుల్లారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సికిందర్ రెడ్డి, వనపర్తి బద్రీనాథ్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటికి,ప్రచారం నిర్వహిస్తున్న సిద్ధారం కాంగ్రెస్ యువ,నాయకులు:

సత్తుపల్లి నవంబర్ 28 మన సాక్షి న్యూస్ :సిద్ధారం గ్రామపంచాయతీ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, మండల పరిధిలోని, గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామంలో ఎన్నికల హడావుడి సందడి మొదలైంది పంచాయతీ ఎన్నికలు జరగను నేపథ్యంలో, సర్పంచ్ అభ్యర్థిగా తోటకూర లక్ష్మణ్ ఎంపిక చేశారు, ఇందులో భాగంగా,మట్ట చెన్నారావు, గుత్తా వసంతరావు. కొండ వినయ్ కుమార్, ఆధ్వర్యంలో,ఇంటింటికి, గడపగడపకి, తిరుగుతూ, కాంగ్రెస్ యొక్క అభివృద్ధి ఫలాలు, ప్రజలకు వివరిస్తూ ప్రచారం మొదలుపెట్టారు.ప్రజల యొక్క అవసరాలు తెలుసుకొని తీర్చడానికి, ఎప్పుడు ముందుంటానని, తెలియజేస్తున్నారు. కాంగ్రెస్ యొక్క అభివృద్ధిని, తెలియజేస్తూ, ప్రజలం ప్రజల యొక్క మద్దతును పొందుతున్నారు. గ్రామ పంచాయతీలు రాజకీయం రసవత్వంగా మారింది. ఇప్పటికే, మట్ట చెన్నారావు గుత్తా వసంతరావు కొండా వినయ్ కుమార్ అనుచరులు, కార్యచరణ ప్రారంభించారు. గ్రామస్తులు లక్ష్మణులకు మద్దతు తెలిపేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. రాష్ట ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, 500 రూపాయలకు గ్యాస్,ఇందిరమ్మ ఇల్లు, వడ్డీ లేని ఋణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి.ఆధ్వర్యంలో పథకాలు అందుతున్నాయి అని తెలిపారు.ఇటీవల కాలంలో పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళలకు అప్పగించింది. సామాజిక కార్యక్రమాల నిర్వహణను, గ్రామ సంఘాలకు, మండల సమాఖ్యలకు భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కల్పిస్తున్నది. ప్రతి సంవత్సరం మహిళలకు వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో ఇస్తున్నారాని అన్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ గ్రామ నాయకులు. గద్దల రామకృష్ణ. గోలమూడి కృష్ణయ్య నాకు ఆదినారాయణ. తాళ్ల రాజేంద్ర. నల్లంటి రాంబాబు, నల్లగట్ల మోహన్, సాదు నాగమణి, సాదు పాపయ్య,తడకముల ప్రసాద్. తోటకూర శివ. కిన్నెర శివ. సాదు కృష్ణమ్మ. సాదు వెంకటేశ్వర్లు. సాదు వెంకయ్య. తదితరులు పెద్దలు పాల్గొన్నారు.



# ఎన్నికల పోటీ చేసే అభ్యర్థులకు వెంటనే సర్టిఫికెట్స్ ఇవ్వాలి



మన సాక్షి గొంతుక గోదావరిఖని పట్టణంమీ సేవలో సర్వర్ డౌన్ సమస్యను వెంటనే పరిష్కరించాలిపెండ్యాల రమేష్పివై ఎల్.జిల్లా అధ్యక్షుడుస్థానిక సంస్థల ఎన్నికలు లో సర్పంచ్ గా వార్డు సభ్యులు గా పోటీలో ఉంటున్న అభ్యర్థులకు మూడు రోజుల సమయం ఉండడంతో కులం సర్టిఫికెట్ నివాస ఆదాయం సర్టిఫికెట్ వివిధ సర్టిఫికెట్ల కోసం తిరగడానికి సమయం సరిపోదు అభ్యర్థులు పోటీ చేసే వాళ్లకు ప్రచారం చేసుకునే సమయం కూడా తక్కువ ఉంది సర్టిఫికెట్ల కోసమే తిరగడానికి సమయం ఎక్కువ అవుతుంది అందుకని సర్టిఫికెట్లు జారీ చేయడానికి ప్రత్యేకమైన కౌంటర్స్ పెట్టి ఒకేరోజులా సర్టిపై చేసి ఇవ్వాలని తాసిల్దార్ గారిని కోరుతున్నాం మీ సేవలో అప్లై చేసి జిపిఏ ఆర్ఐ ఎమ్మార్వోల సంతకాలయి సర్టిఫికెట్లు తీసుకోవాలంటే రెండు మూడు రోజులు గడుస్తుంది, అధికారులు అందుబాటులో లేకపోతే అభ్యర్థులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు అందుకని అధికార యంత్రాంగం అంతా అందుబాటులో ఉండి అభ్యర్థులకు కావాల్సిన సర్టిఫికెట్లను వెంటనే సర్టిపై చేసి ఇవ్వాల్సిందిగా ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కమిటీగా కోరుతున్నాం.

# సిపిఎం బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి బలమున్న అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధం



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నాగార్జునసాగర్ నియోజకవర్గం గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని లిసిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. హాలియాలోని సుందరయ్య భవన్ లో పెద్దవూర,తిరుమలగిరి సాగర్ పార్టీ మండల కమిటీల సంయుక్త సమావేశం ఎస్ కె బషీర్, వి పుల్లయ్య ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాయితీతో పనిచేసే సిపిఎం బలపరిచిన అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. డబ్బులు,మద్యం కులం మతం ప్రాంతం వివిధ ప్రలోభాలతో వచ్చే అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, పెద్దవూర మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, తిరుమలగిరి సాగర్ మండల కార్యదర్శి జటావత్ రవి నాయక్, ఇరు మండలాల నాయకులు కత్తి శ్రీనివాస్ రెడ్డి, దంతాల నాగార్జున, జగదీష్, చాంద్ పాషా, బుర్రి సైదులు, దోరేపల్లి మల్లయ్య, పొదిల వెంకన్న, లచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల పై పోలీసులు ప్రత్యేక నిఘా



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని శుక్రవారం ఎస్సై పొదిలి వెంకన్న హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన పంచాయతీ ఎన్నికలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు,ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాప్,ఫేస్బుక్,ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు.ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం,షేర్ చేయడం నేరంగా పరిగణించ బడుతుందని అన్నారు. గ్రూపులో ఇలాంటి పోస్టులు షేర్ అయితే,ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడతారని తెలిపారు.ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్టను ఫార్వర్డ్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేయబడతాయని పెర్కొన్నారు.కాబట్టి సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారి పై కఠిన చర్యలు తప్పవని,వారిపై కేసులు కూడా తప్పక నమోదు చేస్తామని ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు.

# గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక

## సర్పంచ్అభ్యర్థులను ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ







మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు సాల్వపూర్ మిద్దెల శ్రీధర్ గౌడ్,నారాయణపురం పొన్నాల స్రవంతి, దబ్బకుంటపల్లి కొంతం చంద్రకళ స్వామి, రామచంద్రగూడెం గొలుసుల కనకయ్య, ఇటికాలపల్లి కొలుగూరి రాములు, గోపాల్ నగర్ పేరబోయిన కళ్యాణి పరశురాములు, చిన్న రామచెర్ల ఆజాం, ఆలింపూర్ గ్రామం పాకాల పద్మ నరసింహులులను అభ్యర్థులుగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సర్పంచ్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా గ్రామ గ్రామాన బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవడానికి  ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు చల్ల శ్రీనివాసరెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, మాజీ సర్పంచ్ నారేండ్ల బాల్ రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, పర్వతం మధు ప్రసాద్, సీనియర్ నాయకులు ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, దూడల కనకయ్య గౌడ్, చందు, ఎండి అజీమ్, తిరుపతి గౌడ్, ఆముదాల భూపాల్ రెడ్డి,  బొమ్మెన నర్సింలు, వద్దీ మల్లయ్య ,వెంకటయ్య, సిరి పాటి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు జ్యోతిరావు పూలే





మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:సంఘసంస్కర్త, సామాజికవేత్తగా, సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషిచేసి కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి, రచయిత మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించిన రిటైర్డ్ జిహెచ్ఎం పోచంబావి మహేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజిక వైతాళికుడు, మానవాళి చేత మహాత్మా అని పిలుచుకున్న గొప్ప మహనీయుడు జ్యోతిరావు పూలే. అక్షరాన్ని అందరికీ అందించిన మహనీయుడు. జ్యోతిరావు పూలే సర్వస్వం సమాజ అభ్యున్నతి కోసమే దార పోసిన యుగపురుషుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అనేకమైన సంఘర్షణలతో కూడిన నేటి సమాజానికి ఒక ఆశ రూపకంగా నిలిచిన మహనీయుడు జ్యోతిరావు పూలే. అన్యాయాలను ఆధిపత్యాన్ని ఎదిరించి అట్టడుగు వర్గాలను హక్కుల చేర్చుకున్న మహనీయుడే జ్యోతిరావు పూలే.

# కలకోట కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పైడిపల్లి అనిత కిషోర్ నామినేషన్ దాఖలు




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండలం కలకోట గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణ రాజకీయ రంగులతో కదిలిపోయింది.కాంగ్రెస్ కార్యకర్తలు,మహిళా సంఘాలు,యువత,పెద్దలు అందరూ ఒకే శబ్దంగా జెండాలను ఊపుతూ అనిత కిషోర్‌కు అండగా నిలిచారు.కలకోట గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అభ్యర్థిగా పైడిపల్లి అనిత కిషోర్ గురువారం అధికారికంగా నామినేషన్ పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా తరలివచ్చి మహిళా నేతృత్వానికి తమ మద్దతు వ్యక్తం చేశారు.అనిత కిషోర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి,పారదర్శక పాలన,మహిళా సాధికారత, యువత కోసం ఉపాధి అవకాశాలు వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుంటానని తెలిపారు. కలకోటను సేవాభావంతో ముందుకు నడిపేందుకు వచ్చిన ఈ అవకాశం గ్రామం మొత్తం సహకారంతో అభివృద్ధి వైపు దూసుకెళ్తుంది అని ఆమె అన్నారు.పిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానికులు ఆమెతో కలిసి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నక్కవానిగూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కండ్రాజు రవి



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, రాష్ట్ర యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి  ఆదేశాల మేరకు నక్కవానిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బోడపట్ల ఐలయ్య ఆధ్వర్యంలో నక్క వాని గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కండ్రాజు రవి ని బలపరిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,గ్రామ నాయకులు పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదిస్తే  సర్పంచ్ గా గెలిచి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ,ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం మార్గం చూపుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు బోడపట్ల ఐలయ్య, గ్రామ యువ నాయకుడు బొట్టు గణపతి ఆధ్వర్యంలో సుమారు 20 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ బండకింది హరిబాబు, మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి, ఎండి మసూద్, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి ,నిడిగొండ శ్రీనివాస్, బాలకిషన్ గౌడ్,చెరుకూరి శ్రీనివాస్, దాతరపు నరేష్, గుర్రపు బాలరాజు, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.